గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 09-05-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-05-09 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-05-10 | 2023-05-11 | 2023-05-12 | 2023-05-13 | 2023-05-14 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.4 | 35.7 | 35.8 | 35.6 | 36.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.2 | 24.8 | 25.0 | 24.7 | 25.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 79 | 81 | 76 | 74 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 54 | 52 | 49 | 46 | 50 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 7 | 7 | 7 | 7 |
| గాలి దిశ (డిగ్రీ) | 150 | 110 | 110 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 5 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 35-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం జిల్లాలో వరి నారు మడులు వేసుకునే రైతులు సరైన రకాలను ఎన్నుకొని కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నీటిపారుదల కింద వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేపట్టాలి. రసంపీల్చే పురుగులను నియంత్రించడానికి విత్తనాన్ని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 2 మి.లీ.+4 మి.లీ. నీటికి కలిపి ఒక కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధిచేయాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| **ఉద్యానవన విభాగం** | **ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా** |
|---|---|
| మామిడి | • మార్కెట్లో అధిక ధర పలికే రకాలలో కాయలకు సంచులు కట్టడం ద్వారా పండు ఈగ, టెంక పురుగు మరియు అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడటమే కాక కాయలు మంచి రంగు తేరుటకు అవకాశం వుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| వాటర్ మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| | ప్రస్తుత వాతావరణం మల్లెలలో నల్లి మరియు ఎర్ర నల్లి ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా డైకోఫాల్ 3 మి.లీ. (లేక) ప్రొపార్ జైట్ 1 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |